నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 25 డిసెంబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శించే స్థాయి పల్లాకు లేదు

నవతెలంగాణ-మద్దూరు



ఉద్యమాల గడ్డ జనగామ ప్రాంతంలో విచ్చలవిడిగా డబ్బు పంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో పల్లాకు ఆయన కుటుంబ సభ్యులకు ఓటు హక్కు ఏ విధంగా వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నోటికి వచ్చినట్లు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడడం అతని స్థాయి దిగజార్చుకోవడమే అవుతుందన్నారు. ఎమ్మెల్సీగా 8 సంవత్సరాలు పని చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఏం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన నాయకుడని, జనగామ ప్రాంతవాసి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను. శాలువాతో ఘనంగా సత్కరించి.మెమొంటోలు అందజేశారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

మేదపల్లిలో నీటి ఎద్దడి

- గ్రామం మొత్తానికి ఒకే సింగిల్ ఫేస్ బోరు
- నూతనంగా నాలుగుబోర్లు వేసినా ఫెయిల్
- కానరాని మిషన్ భగీరథ నీరు
- పలు సర్వసభ్య సమావేశంలో విన్నవించినా ఆచరణకు నోచుకోని వైనం
- సమస్యను తీర్చాలంటూ గ్రామస్తుల వేడుకోలు





నవతెలంగాణ-ఝరాసంగం

గ్రామాలలో అప్పుడే నీటి ఎద్దడి మొదలైంది. గ్రామం మొత్తానికి ఒకే సింగిల్‌ఫేస్ బోరు ఉండడంతో గ్రామస్తులకు సరిపడా నీళ్లు అందడం లేదు. సాధారణంగా వేసవికాలంలో నీటి ఎద్దడి ఏర్పడటాన్ని మనం చూస్తుంటాం. ఝరాసంగం మండలంలోని మేదపల్లి గ్రామంలో వేసవికాలం రాకముందే తాగునీటి కటకటతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచే ప్రజలు బారులు తీరి మంచినీటిని తీసుకెళ్లేందుకు ఊరిలో ఉన్న ఒకే బావి దగ్గర గుమిగూడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఊరు చివరన ఉన్న వారు ద్విచక్ర వాహనాలపై అటుఇటు నాలుగు బిందెలను వేలాడదీస్తూ నీటిని తీసుకుపోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. గత పది సంవత్సరాలుగా గ్రామంలో ఈ సమస్య కొనసాగుతూనే ఉందని, పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

అందని ద్రాక్షగానే మిషన్ భగీరథ నీరు

ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు అందించిన ఘనత తమదేనని గత ప్రభుత్వం ఎన్నో సందర్భాలలో చెప్పిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో ఆ పథకం ఫలాలు గ్రామీణులకు అందని ద్రాక్షగానే మిగిలాయని స్థానికులు వాపోతున్నారు. కనీసం వారానికి ఒక్కసారైనా ఈ నీరు సరఫరా కావడం లేదని, వచ్చినా కూడా నాలుగు బిందెలు మాత్రమే నిండుతాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ నిశితంగా పర్యవేక్షించాలని, రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి రోజువారీ నీటి సరఫరా జరిగేలా చూడాలని ఇంజనీర్లను కోరినా.. నీరు సరఫరా చేస్తున్నామని చెప్పడమే తప్ప అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీరు చేరుతుందా? లేదా? అని తెలుసుకోలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారనేది గ్రామస్తుల సూటి ప్రశ్న. సర్పంచ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశాలలో అధికారులకు విన్నవించినా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపకపోవడం ఏమిటని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లాఅధికారుల దృష్టికి తీసుకెళ్లాం : కంచాన రాథోడ్, పంచాయతీ కార్యదర్శి

గ్రామంలో ప్రస్తుతం రెండుబోరు బావులు మాత్రమే పనిచేస్తున్నాయి. అందులో ఒకటి గ్రామంలో ఉమరొకటి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. రెండిటి కనెక్షన్లు ఒకే పైప్‌లైన్‌కు ఇవ్వడంతో తరచూ మరమ్మతులకు వస్తున్నాయి. ఊరికి దూరంలో ఉన్న పైప్‌లైన్ రైతుల పొలాల మధ్యలో ఉండటం వల్ల మరమ్మతులు చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికీ గ్రామంలో నాలుగు కొత్త బోరు బావులు తవ్వించాం. ఒకటి ఎస్సీ కాలనీలో మూడు నెలల వరకు బాగానే నడిచి తరువాత ఎర్ర నీళ్లు రావడంతో ప్రస్తుతం అది పని చేయడం లేదు. నాలుగింటిలో ఒకటి మాత్రమే కొనసాగుతోంది. మిషన్ భగీరథ కింద దాదాపు 280 టాప్ కనెక్షన్లు అందించాం. ఇంకో ఐదు నుంచి 6 ఇండ్లకు కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదు. నీటి సమస్యకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులకు టెలికాన్ఫరెన్స్‌తో పాటు లిఖితపూర్వకంగా కూడా రాసి ఇచ్చాం.

ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా కొండా సురేఖ

- మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జిగా దామోదర్ రాజ నరసింహ
- ఉత్తర్వులు జారీ చేసిన శాంతకుమారి

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆయా జిల్లాలకు ఇన్చార్జి మంత్రులుగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖను నియమించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కొండ సురేఖ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా పనిచేశారు మెదక్ జిల్లాపై అవగాహన ఉన్న ఆమె ఇన్చార్జిగా నియమించడంతో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోయేందుకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమించారు. ఆంధ్రప్రదేశ్లో డిప్యూటీ సీఎంగా విద్యాశాఖ మంత్రిగా ఆయన పని చేశారు. వీరిద్దరి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాల సరిగ్గా అమలవుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

నేడు అధికారులతో మంత్రి దామోదర సమావేశం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం సంగారెడ్డి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టర్‌లోని ఆడిటోరియంలో అధికారులతో సమీక్షిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలతో పాటు ప్రభుత్వ పరిపాలన అంశాలను చర్చించనున్నారు. సమావేశానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్, జిల్లా అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శరత్ కోరారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ద్దిపేట

జిల్లా ప్రజలకు, క్రైస్తవులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, అ ఏసు ప్రభును ప్రార్థించారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో సెల్ ఫోన్ స్వాధీనం

- బాధితునికి ఫోన్ అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకున్న హుస్నాబాద్ పోలీసులు ఆదివారం తిరిగి బాధితుడికి అప్పగించారు. హుస్నాబాద్ మండలంలోని కుచనపల్లి గ్రామానికి చెందిన నిమ్మకంటి దీపక్ గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ పోగొట్టుకున్నాడు. తన ఫోన్ పోయిందని హుస్నాబాద్ పోలీస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పోగొట్టుకున్న వ్యక్తికి సెల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పోలీసులు మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే లేదా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన వెంటనే సీఈఐఆర్ లో పూర్తి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

నవతెలంగాణ-రాయపోల్



క్రిస్మస్ వేడుకలకు మండల పరిధిలోని రాయపోల్, తిమ్మక్‌పల్లి, అనాజిపూర్, కొత్తపల్లి, రామారం, వడ్డేపల్లి, బేగంపేట, ముంగాజ్‌పల్లి, ఆరేపల్లి తదితర గ్రామాల్లోని చర్చిలను సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. డిసెంబర్ 25 ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రైస్తవులు ఎంతో పవిత్రమైన రోజుగా భావించి, ఆ పర్వదినాన్ని కుటుంబ సభ్యులందరితో కలిసి ఉల్లాసంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటారు. క్రిస్టమస్ పండుగకు నిర్వహించుకోవడానికి చర్చిలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుండి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి సిద్ధం చేసుకున్నారు.క్రైస్తవులకు క్రిస్టమస్ పండుగ అతి పెద్ద పండుగ. క్రిస్టమస్ పండుగ రోజు చిన్న పెద్ద కుటుంబ సభ్యులు అందరూ నూతన వస్త్రాలు ధరించి, రకరకాల భోజనాలు ఏర్పాటు చేసుకుని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ అందరూ కలిసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు.

హుండీని దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంలోని దుర్గామాత దేవాలయంలో శనివారం తెల్లవారుజామున హుండీని దొంగలించిన నిందితుడిని ఆదివారం చేర్యాల పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు చేర్యాల మండల కేంద్రానికి చెందిన కమలాపురం శ్రవణ్‌గా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ ఒడ్డాటి దామోదర్ తెలిపారు.

కనబడుట లేదు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గౌరవెల్లి కొత్త కాలనీకి చెందినటువంటి బైరి వెంకటయ్య (55) తండ్రి మల్లయ్య కనబడుటలేదు. దీంతో తన పెద్ద కుమారుడు బైరి భాస్కర్ అక్కన్నపేట పోలీస స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 22న మధ్యాహ్నం ఒంటిగంటకు హుస్నాబాద్ వెళ్తున్నానని చెప్పి వెళ్లారు. రెండు రోజులైనా తిరిగి రాకపోవడంతో బంధువులు ఇతర ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టామని ఎస్సై తెలిపారు. అతని ఆచూకీ తెలిసినవారు 8790492219కు సమాచారం అందించాలని తెలిపారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిరుదొడ్డి



పితృవియోగంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి పదో తరగతి స్నేహితులు అండగా నిలిచారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన గున్నాల పరశురాములు తండ్రి ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని తోటి మిత్రులు అందరు కలిసి మిత్రుడు పరశురాములకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబానికి పదో తరగతి స్నేహితులు అండగా నిలిచి 17 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని పరశురాములు ఓదార్చి తామంతా అండగా ఉన్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. పదవ తరగతి విద్యార్థులు దేవరాజు అల్లిబిల్లి కుమార్ నాగరాజు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో భూసారం కాపాడుదాం

- ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి కత్తెరసాల శ్రీనివాస్

నవతెలంగాణ-రాయపోల్



సేంద్రియ వ్యవసాయం, సస్యరక్షణతో భూసారం కాపాడి, భావితరాలకు స్వచ్ఛమైన సారవంతమైన నేలను అందిద్దామని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థి కత్తెరసాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో వ్యవసాయ పంట పొలాలను పరిశీలించి సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ భూముల పరిశోధనలో భాగంగా నేలతత్వం, భూమి తేమ నిలువలు, భూమిలో ఆమ్లం, క్షారం ఎంతమేరకు ఉన్నాయని, పరీక్షల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నేల లేకపోతే ఆహారం లేదని, ఆహారం లేకపోతే జీవం లేదని, ఈ సర్వజీవులకు ఆధారం నేల అని, అలాంటి నేల అధికంగా క్రిమిసంహారక మందులు వాడకం వల్ల సహజ భూసారం తగ్గిపోతోందని అన్నారు. తద్వారా ఇప్పటి వరకు భూమి సహజ సారం 40 శాతం మేరకు తగ్గిపోయిందని ప్రపంచ వ్యవసాయ పరిశోధనలు ధ్రువీకరిస్తున్నాయని పేర్కొన్నారు. నేలను కాపాడుకునేందుకు వ్యవసాయదారులందరు రసాయన ఎరువులు, క్రిమిసంహారక రసాయన మందులు వాడకం తగ్గించాలని, ఆధునిక పద్ధతులలో సేంద్రియ సహజ ఎరువులు వాడుతూ వ్యవసాయం చేయాలని అన్నారు. సేంద్రియ విధానంలో వ్యవసాయం చేస్తూ పంట అధిక దిగుబడి సాధించొచ్చని, దాని ద్వారా వ్యవసాయం లాభసటిగా మారుస్తూ రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి నేలను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చన్నారు. కార్యక్రమంలో పరిశోధకులు దేశ బయిన నర్సింలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి మెదక్ జిల్లా మల్లాఖాంబ్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట

పాఠశాల క్రీడా సమాఖ్య సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ లోనీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అండర్ 14 ,17 విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా మల్లాఖాంబ్ క్రీడాకారుల ఎంపిక 25న ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో బాలుర, బాలికలకు ఎంపిక కార్యక్రమం ఉంటుందనీ, ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ బోనఫైడ్ తో హాజరు కావాలనీ సూచించారు. దూరప్రాంతల నుండి వచ్చినవారికి భోజన వసతి ఉంటుందన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమవనజ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన స్వాతి పెళ్లి నిమిత్తం కరీంనగర్‌కు చెందిన చింతకింది వెంకటేశం జన్మదిన సందర్భంగా పద్మ దంపతుల సహకారంతో ఈ అమ్మాయికి పుస్తె (మంగళసూత్రం)మట్టెలు, పెళ్లి చీర, గాజులు, ఇతర పెళ్లి సామగ్రి అందజేసినట్లు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్‌అత్మ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ గవర్నర్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ గవర్నర్ సోమశివకుమార్, ఝాన్సీ క్లబ్ మాజీ అధ్యక్షురాలు స్వరూప, నూతన సభ్యుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- సాట్స్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి
- పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలి
- సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, జాతి స్థాయిలో ప్రతిభ చూపి దేశం తరపున ఇతర దేశంలో జరిగే అంతర్జాతీయ క్రీడలో రాణించాలని సాట్స్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. సిద్దిపేట సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ ఇంటర్ డిస్టిక్ రోడ్డు రేస్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు రంగనాయక సాగర్‌పై జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాసులు, వెంకట నరసయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఆదివారం క్రీడల ముగింపు సందర్భంగా రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు చాలెంజ్గా తీసుకొని తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. వారిని ఎంకరేజ్ చేయాలని, ప్రాక్టీస్ కోసం వారికి సహకరించాలని సూచించారు. ఎక్కువమంది క్రీడాకారులు ఇక్కడ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జాతీయస్థాయిలో రాణించి, మన దేశం తరపున ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనాలని తన కోరిక అని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలను అందరి సహకారంతో విజయవంతంగా ముగించుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయకాంతరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఎంపికలకు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇప్పటినుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈవెంట్లు అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తామన్నారు. ప్రతి క్రీడాకారుడు రోజు శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. విజయవంతంగా క్రీడలను నిర్వహించిన జిల్లా సంఘాన్ని అభినందించారు. సైకిల్ క్రీడాకారుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, పరిశీలకులు విజయభాస్కర్‌రెడ్డి, అశోక్, మనోహర్, సీనియర్ క్రీడాకారుడు మాక్స్ వెల్ మాట్లాడుతూ తక్కువ సమయంలోనే మంచి ఏర్పాట్లను జిల్లా కమిటీ చేసిందని అభినందించారు. 20 జిల్లాల నుండి 200 పైగా క్రీడాకారులు రావడం శుభ పరిణామం అని అన్నారు. అనంతరం జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెడల్స్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సిద్దిపేట సెంటర్ శిక్షకులు సంజీవ్, రవీందర్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు వెంకటస్వామి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు నిత్యావసర సరుకుల అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మాసపాక యాదయ్య నిరుపేదకు నిత్యావసర సరుకులు అందించారు. బస్వాపూర్ గ్రామానికి చెందిన స్థానిక యువకులు కొందరు కలిసి హెల్పింగ్ హాండ్స్ అనే ఒక సంఘం ఏర్పాటు చేశారు. ఆదివారం యాదయ్యకు నిత్యావసర సరుకులు అందజేశారు.

కేంద్ర సంక్షేమ పథకాలతో గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ప్రభుత్వ ముఖ్య కార్యనిర్వాహణాధికారి కమల్‌వర్ధన్‌రావు

నవతెలంగాణ పటాన్‌చెరు



కేంద్ర సంక్షేమ పథకాలతో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమం ద్వారా ప్రజలను కేంద్ర పథకాలపై చైతన్య పరుస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ముఖ్య కార్య నిర్వహణ అధికారి కమల్‌వర్ధన్‌రావు అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కర్దనూర్‌లో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ అవగాహన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలందరినీ భాగ్యస్వాములను చేయడం, కేంద్ర పథకాలను లబ్ది పొందిన వారి ప్రేరణతో అర్హులైన ప్రజలకు అందే విధంగా పథకాల గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఒకప్పుడు సేంద్రియ ఎరువులతో పంటలు పండించే వారమని, ప్రస్తుతం రసాయన ఎరువులతో పంటలు పండించడంతో అనారోగ్యాలను కొని తెచ్చుకుంటున్నామని చెప్పారు. స్వీట్స్, కూల్ డ్రింక్స్, కేకులు లాంటి కొవ్వు పదార్థాలతో కూడినవి తినకూడదని, పోషక పదార్థాలతో కూడిన కూరగాయలు, పండ్లు వంటివి తినాలన్నారు. ప్లాస్టిక్ విచ్చలవిడిగా వాడడంతో దాని ప్రభావం ప్రజా జీవన విధానంపై చూపుతున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో అవగాహన కనిపిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి, శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, డిఎల్పిఓ సతీష్ రెడ్డి, ఎంపీ ఓ హరి శంకర్ గౌడ్. గ్రామ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి ఉప సర్పంచ్ వడ్డే కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి కురుమ శ్రీశైలంకు ఇవ్వాలి

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం


నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి ఉమ్మడి మెదక్ జిల్లా వాసి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కురుమ శ్రీశైలంకు కేటాయించాలని పలువురు కురుమ సంఘం నాయకులు కోరారు. ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కురుమ సంఘం యూత్ అధ్యక్షులు అరేగూడెం సర్పంచ్ పాల్వంచ శేఖర్, తూప్రాన్ మండల అధ్యక్షులు నరేష్ బందెల కురుమ, మనోహరాబాద్ అధ్యక్షులు సురేష్ కురుమ మాట్లాడుతూ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని కురుమ సామాజిక వర్గానికి చెందిన ఓయూ విద్యార్థి నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా వాసి కురుమ శ్రీశైలంకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి చాలా కాలం నుంచి ఇతర కులాల వారికి కేటాయించి కురుమల జాతిని కించపరుస్తున్నారని తెలిపారు. కురుమల కుల దైవం కొమురవెల్లి మల్లన్న కావున ఈసారి వేరే కులస్థులకు కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

'కొమురవెల్లి దేవాలయంలో ఇతర కులాల నాయకులకు పదవులు ఇవ్వడంతో మల్లన్నకు బండారు పూజలు చేయకుండా విభూతితో పూజలు చేసి మల్లన్న దేవాలయ సంస్కృతిని మారుస్తున్నారు. మల్లన్న దేవస్థానం సంప్రదాయాలను కాపాడుకోవడానికి కురుమ కులానికి చెందిన వారికే చైర్మన్ పదవి కేటాయించాలి. లేనిపక్షంలో దేవస్థానం ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తాం' అని అన్నారు. విద్యార్థి దశ నుంచి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా, రాష్ట్ర స్థాయిలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా వాసి స్థానికుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కురుమ శ్రీశైలంకు దేవస్థానం చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.

ఏసుక్రీస్తు దీవెనలతో మంచి పాలన అందిస్తాం

నవతెలంగాణ-సిద్దిపేట



ఏసుక్రీస్తు ప్రభువు దీవెనలతో ఐదేళ్లపాటు ప్రజలకు మంచి పాలన అందిస్తామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆదివారం చర్చిలో ప్రీ క్రిస్మస్ వేడుకల్లో చర్చి పాస్టర్ తో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లపాటు అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండేలా, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మరింత పనిచేసేలా మీ చల్లని మనసుతో ఆయనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మైనార్టీ అధ్యక్షులు మజార్ మాలిక్, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారీ మధు, సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశద్, నజ్జు అయూబ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
సంగారెడ్డి 2
సోమవారం | 25 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మెథడిస్ట్ చర్చిలో మాజీమంత్రి ప్రత్యేక ప్రార్ధనలు

నవతెలంగాణ-జహీరాబాద్



మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చంద్ర శేఖర్, ఆయన సతీమణి ప్రమీలతో కలిసి మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో ఆది వారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు అనంత నవీన్ కుమార్.. వారికి క్రిస్మస్ సందర్భంగా కేకులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్య క్షుడు నర్సింలు, నాల్కల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మొగుడంపల్లి మండల అధ్యక్షుడు మక్సుడ్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఉగ్గేలి రాములు, కాజామియా, భీమయ్య, శామ్యూల్, అర్షద్ పటేల్ పాల్గొన్నారు.

నేపాల్ పర్యటనలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేపాల్ దేశంలో పర్యట స్తున్నారు. సీతాదేవి జన్మస్థలమైన జనక్‌పూర్ జానకి మాతా దేవాలయాన్ని స్థానిక ముఖ్యమంత్రి సరోజ్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆదివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్,ల్ నాయకులు వెంకట్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు.



'రేపటి ఆవిష్కర్తలను రూపొందించడం'పై వర్క్‌షాప్

నవతెలంగాణ-పటాన్‌చెరు



హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'రేపటి ఆవిష్కర్తలను రూపొందించడం: మెకానికల్ ఇంజనీరింగ్, రోబోటిక్స్/కృత్రిమ మేథ పాఠ్యాంశాల'పై రెండ్రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ప్రస్తుత మార్కెట్, భవిష్యత్తు అవసరాలకు అను గుణంగా పాఠ్యాంశాలను రూపొందించడం, మెకానికల్ ఇంజ నీరింగ్ నై పుణ్యం-ఆధారిత విద్యను రూపొందించడం లక్ష్యంగా దీనిని నిర్వహించినట్టు మెకానికల్ ఇంజనీ రింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి మార్గ దర్శకత్వంలో, ప్రఖ్యాత పరిశోధనా సంస్థల నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నట్టు తెలిపారు. సూరత్‌లోని ఎన్ఐటీకే నుంచి ప్రొఫెసర్ ఎస్.ఎం. మురుగేంద్ర ప్ప, ఐఐటీ హై దరాబాద్ నుంచి ప్రొఫెసర్ ఆర్.ప్రశాంత కుమార్, వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ వి.వాసు తదితరులు పాల్గొని తమ విలువైన అవగాహనను పంచుకున్నారని పేర్కొన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, కృత్రిమ మేథ, వినూత్న విధానాల అన్వేషణకు ఈ కార్యశాల ఒక వేదికగా ఉపయోగపడిం దనా న్నరు. విద్యా ప్రమాణాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందిం చడంలో వారు చురుకుగా పాల్గొని, పరిశ్రమ డిమాండ్‌కు తగ్గట్టు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో తోడ్పాటును అందించినట్టు తెలిపారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు కూడా ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, ప్రతిపాది త పాఠ్యా ంశాలను మెరుగుపరచడానికి వారి అభిప్రాయాలు, తగు సూచనలను అంది ంచినట్టు డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. పరిశ్రమ అవసరాలను ప్రతిబింబిం చేలా, విద్యార్థులకు సమగ్ర మైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేలా పాం ఠ్యాంశాలను రూపొందించడంలో వారు కీలక భూమిక పోషించినట్టు తెలిపారు.

సీపీఐ(ఎం) ఖేడ్ ఏరియా కార్యదర్శిగా మాణిక్

ప్రజా సమస్యల పరిష్కారినికి పోరాటాలే దిక్కు : మాణిక్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐ(ఎం)) నారాయణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శిగా అతిమేల మాణిక్‌ను ఎన్నుకున్నారు. నారాయణఖేడ్ ఏరియా కమిటీ సమావేశాన్ని పార్టీ ఆఫీసులో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికిఇ పార్టీ జిల్లా కార్యదర్శి జి.జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం ఏరియా కార్యదర్శిగా అతిమేల మానిక్‌ను ఎన్నుకున్నారు. అనంతరం మానిక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు తప్పా.. మరో మార్గం లేదన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండానే అని అన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బసవేశ్వర ప్రాజెక్టు పను లను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు. నిజాంపేట్ నుంచి బీదర్ హైవే రోడ్డు నిర్మించాలని.. పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఫార్మ్ ల్యాండ్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను, వినియోగ దారులను పెద్ద ఎత్తున మోసాలు చేస్తున్నారని ఆరోపించారు. వాటిని ప్రభుత్వం వెంటనే వెంటనే అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు చిరంజీవి, నరసింహులు, అరుణ్, ప్రశాంత్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు



పట్టణాన్ని కప్పేసిన పొగమంచు

ఇబ్బందులు పడ్డ వాహనదారులు, ప్రజలు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణాన్ని పొగమంచు కప్పేసింది. ఆదివారం ఉదయం 9 గంటల వరకు పొగమంచుతో పట్టణమంతా కప్పబడింది. దాంతో వాహనాదారులు రోడ్లపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉదయం పూట వాకింగ్ చేసేవారు కూడా ఈ పొగ మంచుతో కొంత ఇబ్బందులకు గురయ్యారు. ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. 9 గంటల తర్వాత సూర్యుడు రావడంతో అందరూ అప్పుడు బయటకు వచ్చారు.



భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్కూరి నర్సింహ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ముఖ్య కార్యదర్శి శేషాద్రికి భవన నిర్మాణ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా పటాన్‌చెరు పట్టణంలో ఆదివారం జరిగిన సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. భద్రతా లోపంతో బిల్డింగ్ నిర్మాణ రంగంలో మరియు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అనేక మంది చనిపోతున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం.. కార్మికుల భద్రత, సంక్షేమానికి తప్పకుండా దోహదపడుతుందన్నారు. ఈ కార్రిక్రమంలో ఐఎ న్టియుసి రాష్ట ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే ధాన్యం..

భయం భయంగా ప్రయాణం

రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం



తరచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికార యంత్రాంగం

నవతెలంగాణ-జిన్నారం

కొందరు రైతులు రహదారులపైనే ధాన్యాన్ని ఆరబోస్తుండ డంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీయేడు ఈ సమయం వచ్చిందంటే చాలు.. రహదారుల వెంట భయం భయంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో రోడ్డుపైన ఉన్న వడ్ల కుప్పలు కనిపించకపోవడంతో.. ప్రమాదాలు కూడా జరుగుతు న్నాయి. అయినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవ డం లేదు. రోడ్లపై వడ్లు పోయకూడదని రైతులకు అవగాహన కల్పించడం లేదు. ఇప్పటికైనా వారు స్పందించి.. రైతులకు అవగాహన కల్పించి రోడ్లపై ధాన్యం ఆరబో యకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

జిన్నారం మండల పరిధిలోని జిన్నారం, అన్నారం ప్రధాన రహదారి, అటు వడ్డేపల్లి బొంతపల్లి ప్రధాన రహ దారి, పటాన్చెరువు కొడకంచి జిన్నారం రహదారి, పటాన్‌చెరు శివనగర్, సోలక్పల్లి జిన్నారం రహదారి తదితర ప్రాంతాల్లో ధాన్యాన్ని రోడ్డుపైనే ఆరబోస్తున్నారు. దాంతో ఈ రోడ్లగుండా ప్రయాణాలు సాగించాలంటే ప్రజలు జంకు తున్నారు. దీనికితోడు ప్రస్తుతం చలికాలం కావడంతో సాయంత్రం ఆరు గంటల నుంచి చీకటి కమ్మేసుకుంటు న్నదని.. ఈ నేపథ్యంలో రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు కని పించకపోవడంతో తరచూ ప్రమాదాలు కూడా జరుగు తున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిన్నారం మండలంలోని ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తులు అత్యధికంగా జరిగే సోలక్పల్లి, రాళ్లకత్వ, శివానగర్, ఊట్ల, మంగంపేట, జిన్నారం, జంగంపేట, కొడకంచి, వావిలాల, చౌదరి గూడెం, లక్ష్మీపతి గూడెం, నల్తూరు, కొర్లకుంట, మంత్రి కుంట, మాదారం, తదితర ప్రాంతాల్లో వరిధాన్యం ఎక్కువగా పండిస్తుంటారు. ఈ ప్రాంతాల్లో రహదారులపై ఎక్కువగా ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఈ ప్రాంత రైతులకు ఎప్పడికప్పుడు అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారులు, ఐకెపి అధికార వర్గాలు విఫలమయ్యాయి.

అధికారులు అవగాహన కల్పించండి..

ఇదే ప్రధాన రహదారుల గుండా వ్యవసాయ శాఖ, ఐకెపి, అధికారులు ప్రయాణాలు సాగిస్తుంటారని.. వారికి ఈ సమస్య అసలు కనిపించడం లేదా? ఒకవేళ కనిపించినా మనకెందుకులే అంటూ మిన్నకుంటున్నారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ధాన్యం కోతకు వచ్చే సమయ ంలోనే అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. రోడ్లపై ధాన్యం పోయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భూ ఆక్రమణలపై కఠిన చర్యలకు సిద్ధం

- కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తే క్రిమినల్ కేసులు నమోదు
- ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక బృందాల ఏర్పాటు..
- సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి
- వివాదాస్పద భూముల్లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ- అమీన్‌పూర్

ఐలాపూర్ భూఅక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది, ఆక్రమణలకు పాల్పడింది ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ఐలాపూర్‌లోని వివాదాస్పద భూముల్లో కొనసాగుతున్న ఆక్రమణలపై స్థానిక తహసీల్దార్ గౌరీవత్సలతో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దాంతో అక్కడున్న భూ ఆక్రమణదారులు.. అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిందేనని, నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్కరు ప్రయత్నించినా క్రిమినల్ కేసులు పెట్టాలని ఆర్డీఓ స్థానిక అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఐలాపూర్ భూ ఆక్రమణలపై అంతు తేలు స్తామని.. ఇకపై ఏ ఒక్క గజం కబ్జాకు గురైన చూస్తూ ఊరుకోబోమన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ వేసి.. గట్టిగా ఏర్పాటు చేయనున్నామని అందుకు సమన్వయం లోపం లేకుండా అన్ని శాఖల అధికారులు పని చేయాలని సూచించారు. అమీన్పూర్‌లో విలువైన ప్రభుత్వ భూములు ఉన్నాయని అందుకు పరిరక్షించేందుకు జిల్లా సర్వే అధికారులు వారానికి రెండు రోజులు స్థానికంగా అందుబాటులో ఉంటారని.. స్థానిక అధికారులతో ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సైతం ఐలాపూర్ శివారు ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని.. కోర్టు ఆదేశానుసారం పనిచేయాలని లేదంటే వేటు తప్పదని హెచ్చ రించారు. అదేవిధంగా వివాదాస్పద భూముల్లోనూ ప్రభుత్వ భూముల్లో సూచిక బోర్డులు ఏర్పా టు చేసి ప్రజలకు సమాచారం అందేలా చూడాలని ఆదేశిం చారు. సామాన్య ప్రజలు సైతం మాయమాటలు విని వివాదాస్పద భూములు కొనుగోలు చేయొద్దని.. కొనే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. అవసరమ నుకుంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్ర దించాలని ఆర్డీఓ సూచించారు. ఆయన వెంట డిప్యూటీ సర్వేయర్ బాల రాజ్, ఆర్ఐ రఘునాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యద ర్శులు సచిన్, బిందు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య సినిమా సన్నాహక సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి



తన మరణంతో 3 వేల గ్రామాలను విముక్తి చేసిన వీరుడు.. 10 లక్షల ఎకరాల భూములు పేద ప్రజల పంప కానికి కారణమైన యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర పై తెరకెక్కనున్న సినిమా సన్నాహక సమావేశాన్ని ఆ సిని మా నిర్మాత సేనాపతి ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్ లో ఆదివారం నిర్వహించారు.పలు బీసీ, దళిత సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ.. పోరాట యో ధుడు దొడ్డి కొమురయ్య చిత్రాన్ని నిర్మించాలనే దర్శకుడు యం.సేనాపతి సంకల్పం గొప్పదన్నారు. మన జాతుల్లో పుట్టిన మహనీయుల పోరాట చరిత్రలను, జీవిత గాధలను సినిమాలుగా ప్రజలను జాగృతం చేయాలన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఇదో సంచల నమని.. ఎందుకంటే ఒక వీర ుడి జీవిత చరిత్రను ప్రజలే సినిమాగా తీయడం ప్రపం చంలో ఎక్కడా జరగలేదన్నారు. సినిమా రూపంలో దొడ్డి కొమురయ్య చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో 17 కులాల సంచార జాతుల సంఘ ం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ చౌహన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అద్యక్షుడు దుర్గాప్రసాద్, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, రజక సంఘం జిల్లా అధ్య క్షులు నగేష్,బిసి సంఘాల నాయకులు భూమయ్య, శ్రీధర్, నగేష్, మల్లేష్, రాహుల్, నరేందర్, అఖిల్, రఘు తదిత రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చిత్ర దర్శకులు ఎం. సేనాపతి అధ్యక్షత వహించారు. దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ సంగారెడ్డి జిల్లా చైర్మెన్‌గా బీరయ్య యాదవ్, వైస్ చైర్మెన్ జాన్సన్, జిల్లా కన్వీనర్‌గా పంబాల దుర్గాప్రసాద్ , కో-కన్వీనర్ హనుమంతు రామ్ జోషి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా డి కిష్టయ్య, మానయ్య, ఎస్.అర్జున్, డాక్టర్.జనార్ధన్, రాందాస్, ఏ.మల్లేశం, శంకర్, జ్ఞానేశ్వర్, అంబదాస్, మల్లేశం, ఆశన్న గౌడ్, బుచ్చంద్ర, యాకూబ్, పాపయ్య, సంగమేశ్వర్, హరికిషన్, శ్రీకాంత్, అశోక్, కిషోర్, శేఖర్, వెంకటరమణ, శ్రీనివాస్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చర్చిలకు కేకుల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

క్రైస్తవులు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని చర్చిలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కేకు లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పటా న్చెరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి చర్చి పాస్టర్లకు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృ ద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, పాస్టర్లు పాల్గొన్నారు.



వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతరలో భాగంగా ఆదివారం మల్లికా ర్జునస్వామి కళ్యాణం, అగ్నిగుండాలు, స్వామివారికి అభిషే కం, గొలుసు తెంపుట, కుంకుమార్చన గొల్ల బీర్ల వారిచే శ్రీ మల్లికార్జునస్వామి వారి జీవిత చరిత్ర , ఒగ్గు కథ కార్యక్రమ ాలు అన్నదానం నిర్వహి ంచారు. ఈ జాతరకు గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు నర్సింలు యాదవ్, గ్రామ సర్పంచ్ నర్సింలు, పెద్దగొల్ల రక్షణ్ యాదవ్, బడంపేటట మల్లేశ్, రవి కే మల్లేశం ఆలయ కమిటీ చైర్మన్ అంజయ్య ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆధిపత్యాలన్నింటి అంతమే పెరియార్‌కు నిజమైన నివాళి

- ఆయన స్ఫూర్తితో సామాజికోద్యమాలు
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



దేశంలో వేల ఏండ్లుగా కొనసాగుతున్న అన్ని రకాల ఆధిపత్యాలను అంతం చేయడమే భారత సామాజిక ఉద్యమ పితామహుడు పెరియార్ రామస్వామి నాయకర్‌కు అందిం చే ఘనమైన నివాళి అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో పెరియార్ రామస్వామి నాయకర్ 50వ వర్ధంతి సభను ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. పెరియార్ స్ఫూర్తి.. భౌతికవాద దృక్పథం దక్షిణ భారతదేశమంతటా వ్యాపించిందన్నారు. తమిళనాడులో ఆనాడే విగ్రహారాధన పైన.. దేవుడు, మూ ఢనమ్మకాలు, బ్రాహ్మణాధిపత్యంపై పెరియార్ తిరుగుబాటు బావుట ఎగరవేశాడని కొనియాడారు. వేదాలను బ్రాహ్మ ణిజాన్ని ప్రశ్నించడం ద్వారా ప్రజలు చైతన్యవంతులు కావాల న్నారు. మానవాతీత శక్తులను అంగీకరించొద్దని.. బ్రాహ్మ ణిజం మనుషుల్ని ముక్కలు చేసిందని.. ప్రతి మనిషి నాస్తికు డుగా శాస్త్రీయ దృక్పథంతో కృషి కొనసాగించాలన్నారు. సోవియట్ రష్యాకి వెళ్లి అక్కడి కమ్యూనిజాన్ని తెలుసుకొని వచ్చి ప్రశ్నించడం నేరమైతే ఆ నేరాన్ని పదేపదే చేస్తానని పెరియార్ చెప్పడం గొప్ప విషయమన్నారు. నేటితరం.. ప్రశ్నించడం ద్వారా పెరియార్ స్ఫూర్తి పొందాలన్నారు. ఒక దేశం మరొక దేశంపై.. ఒక మతం మరొక మతంపై, స్త్రీలపై పురుషులు, తక్కువ కులంపై ఎక్కువ కులం చేసే ఆధిప త్యాలన్నింటి పైన మానవీయ దృక్పథంతో ఉద్యమిం చాలన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ మూఢవి శ్వాసాలను పెంచి పోషిస్తూ.. మత చాందస భావాలను రెచ్చగొట్టి మనుషులను మట్టి బొమ్మలుగా మార్చే కుట్ర చేస్తు న్నదన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం లేకుండా ప్రశ్నించే చైతన్యం ఉండదన్నారు. ప్రశ్నించే హక్కు కల్పించిన రాజ్యా ంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ సర్కార్ కుట్రలు కుతంత్రాలు చేస్తున్నదన్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం ద్వారా పెరియార్ లక్ష్యాలు ఆశయాలను నేటితరం ముందు కు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపా ధ్యక్షులు శివక ుమార్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, మహేష్, జంగయ్య, సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ రాష్ట్ర డైరెక్టర్‌ను సన్మానించిన భరత్ సత్యనారాయణ

నవతెలంగాణ-కల్హేర్



స్టేట్ హెల్త్ డైరెక్టర్‌గా ఇటీవలే నియమితులైన డాక్టర్ రవీంద్ర నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భరత్ సత్యనారాయణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డైరెక్టర్‌కు దృష్టికి భరత్ నారాయణ తీసుకెళ్లారు. జీ.ఓ142ను రద్దు చేయాలని కోరారు. ఇందుకు రవీంద్ర నాయక్ బదులిస్తూ.. అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి బానోత్ నెహ్రూ నాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బాబూలాల్ రాథోడ్ , బాలరాజు, రేవన సిద్ధప్ప, రామ్మోహన్, చంద్రియ మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు ఉన్నారు.

అయోధ్య రామ మందిర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలతో..

జిన్నారంలో నేడు ఊరేగింపు

నవతెలంగాణ-జిన్నారం

అయోధ్యలో రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకుని 22 జనవరి 2024 ప్రాణ ప్రతిష్ఠ సందర్భాన్ని పురస్కరిం చుకొని అయోధ్య రామ మందిర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలతో నేడు(సోమవారం) భారీ స్థాయిలో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు హిందూ ధర్మ పరిరక్షణ సమితి ప్రతినిధులు తెలిపారు. ఉదయం జిన్నారం హనుమాన్ మందిరం నుంచి 7.30 నిమిషాలకు అక్షింతలు, కలశాలతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం స్థానిక కోదండ రామాలయం చేరుకోవడంతో ముగుస్తుం దన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
3
మెదక్
సోమవారం | 25 డిసెంబర్ 2023 | www.navatelangana.com

బంగారమ్మ తల్లి జాతరలో ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న బంగారమ్మ తల్లి జాతరలో.. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు రాలు సుహాసిని రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా నాయకులు నవీన్ గుప్తా, నాయకులు షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలేశుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంతోష్ రెడ్డి ఉన్నారు.





తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రం కృష్ణ గౌడ్

నవతెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణలో 64 కాంగ్రెస్ పార్టీ సీట్లు గెలుపొంది సీఎం రేవంత్ రెడ్డి కావడంతో..వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చంద్రం కృష్ణగౌడ్ తిరుమలలోని శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ శ్రీవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశాడు. సీఎం రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని ప్రజలు మెచ్చిన విధంగా తీర్చిదిద్దాలని కోరుకున్నారు.

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు..



నవతెలంగాణ-హవేలీఘనపూర్

క్రిస్మస్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని కుచన్‌పల్లి గ్రామంలో గల తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం మాట్లాడుతూ.. క్రిస్టియన్లందరు ఈ పండుగను సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు. క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుతారన్నారు. మానవత్వాన్నిచాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, అన్ని వర్గాల ప్రజలకు ఆచరణీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. నాడు పేదల ఆకలి తీర్చేందుకు నిర్మించిన మెదక్ చర్చ్.. నేడు మెదక్ ప్రాంతానికి తలమానికం అయిందని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. విద్యుత్ దీపాలతో దగదగ మెరిసి పోతున్న చారిత్రాత్మక మెదక్ చర్చ్‌లో ప్రార్ధనలు చేయడం ద్వారా ఈ క్రిస్మస్‌ను మెదక్ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు.

బైక్ అదుపుతప్పి కిందపడడంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోహిర్

ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కోహిర్ మండలంలోని బిలాల్పూర్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది. ఎస్ఐ విట్టల్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బిలాల్పూర్ గ్రామానికి చెందిన కోనగారి వెంకటేష్(38) ఆదివారం ఉదయం సొంత పనుల నిమిత్తం కోహిర్‌కు వెళ్లి.. తిరిగి బిలాల్పూర్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో గ్రామ సమీపానికి రాగానే బైక్ అదుపు కిందపడడంతో.. తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

నా భూమిని లాక్కోవడానికి..
బెదిరిస్తున్నారు

పోలీసులను ఆశ్రయించిన బాధిత రైతు..



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని సర్వే నంబర్ 731లో గల తన అసైన్డ్ భూమిని కొందరు బెదిరించి.. బలవం తంగా ఆ భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని ఓ రైతు పోలీసులను ఆశ్రయించాడు. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ పట్టణానికి చెందిన శ్రీశైలం యాదవ్ అనే రైతుకు 1992లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 731లో 12 గుంటల భూమిని ఇచ్చి పట్టా పట్టా సర్టిఫికెట్ ఇచ్చింది. అయితే కొందరు తనను బెదిరింపులకు గురి చేస్తూ ఆ భూమిని బలవంతంగా తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని రైతు వాపోయాడు. ఈ మేరకు పోలీసులను ఆశ్రయించాడు. దాంతో ఎస్సై శివకుమార్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. భూమికి సంబంధించిన అంశం కాబట్టి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సర్వే చేయిస్తే వాస్తవం తెలుస్తుందన్నారు.



అడవిపందులను తప్పించబోయి ట్రాలీ ఆటో బోల్తా

వ్యక్తి మృతి.. డ్రైవర్‌కు గాయాలు

నవతెలంగాణ-హవేలీఘనాపూర్

అడవి పందులను తప్పించబోయి ట్రాలీ బోల్తా పడగా.. వ్యక్తి మృతి చెందాడు. డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం రాత్రి ఔరంగాబాద్‌తాండా శివారులో జరిగింది. హవేలీ ఘనాపూర్ ఎస్సై ఆనంద్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వేముల రాములు(40) మెదక్ పట్టణంలోని ఓ సిమెంట్ దుకాణంలో పని చేస్తున్నాడు. అయితే పనుల్లో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్‌కు ట్రాలీ ఆటోలో సిమెంటు బస్తాలను డ్రైవర్ రామలింగంతో కలిసి తీసుకెళ్లాడు. బస్తాలను దించిన తర్వాత.. తిరిగి మెదక్ పట్టణానికి వారు బయల్దేరారు. ఈ క్రమంలో ఔరంగాబాద్ తాండా డైట్ కాలేజీ సమీపంలో అడవి పందులను తప్పించబోయి.. ట్రాలీ ఆటో ప్రమాదానికి గురైంది. దాంతో తీవ్ర గాయాలై రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో డ్రైవర్ రామలింగానికి గాయాలు కావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ దుర్మార్గం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు

నవతెలంగాణ-కొండాపూర్

ప్రజా వ్యతిరేక బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. కొండాపూర్‌లో ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. ప్రతిపక్షాల నోరు నొక్కేస్తున్న బీజేపీని.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదన్నారు. పార్లమెంట్‌లో పొగబాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. వారు హాల్‌లోకి రావడానికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీని సస్పెండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీలైన (ఇండియా కూటమి) డిమాండ్ చేస్తే.. ఆ డిమాండ్ చేసిన పార్లమెంటు ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. పొగబాంబుకు అవకాశం కల్పించిన ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీజేపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్నదన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే.. మోడీ ప్రభుత్వం నియంతలాగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగైందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల కార్యదర్శి రాజయ్య, నాయకులు నర్సింహారెడ్డి బాబూరావు, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట గ్రామానికి చెందిన దూదేకుల ముస్తఫా, మామిళ్ల దుర్గమ్మలు ఇటీవలే మృతి చెందారు. ఈ విషయాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దృష్టికి పాపన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లారు. దాంతో ఎమ్మెల్యే రోహిత్ రావు తక్షణమే స్పందించి.. ఇరు కుటుంబ సభ్యులకు రూ.5000. ఆర్థిక సాయం పంపించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఈ సాయాన్ని స్థానిక నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ ఎల్ నరేందర్ గౌడ్ నిట్టూరి నిట్టలాక్షప్ప ముశెట్టి కిష్టయ్య, దోమకొండ కిషన్‌రెడ్డి, దోసని సంగమేష్ కుమ్మరి పోశయ్య, రాములు, తూర్పు నగేష్ తదితరులు పాల్గొన్నారు..



మృతుడి కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుర్రాల ప్రశాంత్ రెండ్రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి.. మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా.. ఆదివారం మృతుడు గుర్రాల ప్రశాంత్ అంత్యక్రియలో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పంజా గౌడ్ ,నాయకులు చింత స్వామి, పిల్లి శివకుమార్ ,వెంకటేష్, పిల్లి మధు, నాగరాజు తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ జీవిత చరిత్ర కళారూప ప్రదర్శన జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హత్నూర

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర లక్ష్యాలు, ఆశయాలపై రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ అకాడమీ వారితో చేపట్టనున్న కళారూపక ప్రదర్శనలను జయప్రదం చేయాలని ఏఐఎస్-ఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండంలోని దౌల్తాబాద్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నేటి నుంచి ఈనెల 28వ తేదీ వరకు అంబేద్కర్ జీవిత చరిత్రపై కళారూప ప్రదర్శనలు ఉంటాయన్నారు. నేడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో, 26న నారాయణఖేడ్ కన్వెన్షనల్ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర, 27న జహీరాబాద్ షే ఫంక్షన్ హాల్‌లో, 28న సంగారెడ్డి అంబేద్కర్ భవన్లో ప్రదర్శనలు ఉంటాయన్నారు. సాయంత్రం 6 గంటల రాత్రి 10 గంటల వరకు కళాకారుల ప్రదర్శనలు కొనసాగుతాయన్నారు. ఈ ప్రదర్శనల్లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శంకరయ్య, గ్రామ అధ్యక్షులు వెంకటేష్, ప్రభాకర్, విజయ్, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత డబ్బులతో..
దళితవాడకు బోరు మోటర్

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక నాయకులు, ప్రజలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని దళితవాడలో నీటి సమస్య ఉన్నదని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు దృష్టికి తీసుకుపోగానే వెంటనే స్పందించి.. తన సొంత డబ్బులతో బోరు మోటారు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్‌లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం బోర్ మోటార్‌ను బిగించినట్టు చెప్పారు. అడగగానే వెంటనే స్పందించి.. నీటి సమస్య తీర్చడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మొదటినుంచి నీటి సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావుకు, రోహిత్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్‌గౌడ్, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్, పంజా బాబు, శ్రీకాంత్ గౌడ్స్,



కన్నాపురం బాగా గౌడ్, మహేష్‌గౌడ్, నాగరాజు, రమేష్, మహేష్, కిషన్, భూమా గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బంగారమ్మ జాతరలో జెడ్పీటీసీ

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న బంగారమ్మ జాతరలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆదివారం పాల్గొని బంగారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బంగారమ్మ జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు ఆంజనేయులు గౌడ్, నర్సింలు, ఆంజనే యు





సదాశివనగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఆకట్టుకున్న చిన్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండల పరిధిలోని కులబ్‌గూర్ గ్రామ పంచాయతీ సదాశివనగర్‌లో 10వ సెమీ క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఎస్. లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు పి.కృష్ణలు పాల్గొని గ్రామస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ ఎం.ఎస్ పాల్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గాన్ని మానవాళి అనుసరించాలన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలన్నారు. ఈ పండుగ కేవలం క్రైస్తవులకు మాత్రమే పరిమితం కాదన్నారు. అనంతరం పిల్లలు, మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల ద్వారా ప్రదర్శనలతో అలరించారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సురేష్ పాల్, రాజన్న, ప్రభుదాస్, క్రిస్టఫర్, రాజేష్ పాల్, గ్రామస్తులు పెంటస్వామీ, కిషన్, సత్యనందం, భాస్కర్, ఆనంద్, కుమార్, అశోక్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని భానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కర్తనూరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంది పరిధిలోని ఆరుట్ల గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక కార్యదర్శి కమల్ వర్ధన్‌రావు హాజరై.. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే వివిధ రకాల పథకాల గురించి వివరించారు. ఆయుష్మాన్ కార్డులను రిజిస్ట్రేషన్ చేయించుకొని ఐదు లక్షల ఆరోగ్య బీమాను ప్రతి కుటుంబం పొందాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్షయ వ్యాధి నియంత్రణ సంయుక్త సంచాలకులు డాక్టర్ రాజేశం, జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కే. రాజేశ్వరి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఇబ్రహీం, డిప్యూటీ డి ఎం ఎం డాక్టర్ నాగనిర్మల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మనోహర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీరామ్, సుధాకర్, వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు సంబంధిత గ్రామ సర్పంచ్లు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-మిరుదొడ్డి



భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. ఆదివారం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగ పరిరక్షణ సామాజిక న్యాయం రిజర్వేషన్ల పరిరక్షణ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయింపులు చట్టం కోసం ఉద్యమం చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దార మల్లయ్య, నక్క రాజయ్య, స్వామి, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
సోమవారం 25 డిసెంబర్ 2023 www.navatelangana.com

బాధిత కుటుంబాన్ని ఓదార్చిన నేతలు

నవతెలంగాణ-గజ్వేల్



బాధిత కుటుంబాలను భారత రాష్ట్ర సమితి నేతలు ఆదివారం గజ్వేల్ మండలం హమ్మదిపూర్ గ్రామంలో ఓదార్చారు. గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బాలవ అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు రాజ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, హైమద్, ఆగయ్య తదితరులు ఉన్నారు.

పేరుకే గజ్వేల్ ఆర్టీవో కార్యాలయం

- వారానికి రెండు రోజులే
- పనిపడితే సిద్దిపేటకు పోవాలే
- ఇక్కడ సీఎం పని చేసిన పూర్తిస్థాయి ఏర్పాలుకాని ఆర్టీఏ
- మంత్రిగారు గజ్వేల్‌పై దృష్టి పెట్టండి





నవతెలంగాణ- గజ్వేల్

కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికార సిబ్బందిని, భవనాలను ఎక్కడ ఏర్పాటు చేయలేదు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండే రెవెన్యూ స్థాయి కార్యాలయాల్లో సరైన సిబ్బంది అధికారులు లేకపోవడం వల్ల అవి ఏర్పాటు చేసి కూడా నిరుపయోగంగానే ఉన్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. గజ్వేల్ ఆర్టీఏ కార్యాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు గజ్వేల్‌లో ఏర్పాటు చేసినప్పటికీ వినియోదారులకు ఏమాత్రం వినియోగంగా లేదు. వారానికి రెండు రోజులు మాత్రమే గజ్వేల్‌లో సేవలు అందిస్తున్నారు. దీంతో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానిక నాయకుల నిర్లక్ష్యంతో గజ్వేల్‌లో పూర్తిస్థాయి ఆర్టీఏ కార్యాలయం ఏర్పడలేకపోయింది. స్థానిక నాయకులు ఏ విషయాన్ని కూడా అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోకపోవడం వల్ల ఇప్పుడు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గజ్వేల్ డివిజన్లో ప్రతి మంగళవారం, శుక్రవారం అధికారులు వచ్చి వాహనాలు తనిఖీలు చేసుడు లైసెన్సులు మంజూరు చేస్తున్నారు. ఈ కేంద్రాల్లో రెండు రోజులు మాత్రమే సేవలు అందుతున్నాయి మిగతా ఐదు రోజులు పనుల కోసం సిద్దిపేటకు వెళ్ళవలసి వస్తుంది. ఇటీవల హుస్నాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. మంత్రిపై గజ్వేల్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గజ్వేల్ లో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేసిన ఫలితం లేదని పేరుకు మాత్రమే బోర్డు పెట్టి అంతంత సేవలు అందిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ హయాంలోనే పూర్తిస్థాయి కార్యాలయం ఏర్పాటు కాకపోవడం విమర్శలకు దారితీస్తుంది. గజ్వేల్ ఆర్టీవో కార్యాలయం మినీ స్టేడియంలో ఏర్పాటు చేసి అప్పటి పాలకులు చేతులు దులుపుకున్నారు. మినీ స్టేడియం క్రీడలకు లేకుండా అప్పటి ప్రభుత్వం చేసిందని విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్లుగా ఉండగా జిల్లా కేంద్రంలో రవాణాశాఖ కార్యాలయం ఉంది. గజ్వేల్, హుస్నా బాద్ డివిజన్ కేంద్రాలుగా ఆవిర్భవించగా, డివిజన్లతో పాటు చేర్యాలలోనూ వారం రెండు రోజుల పాటు అధికారులు సేవ లందిస్తున్నారు. గజ్వేల్ డివిజన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం, హుస్నాబాద్లో ప్రతి సోమవారం, గురువారం, చేర్యాలలో బుధవారం, శనివారం రవాణాశాఖ అధికారులు సేవ లను అందిస్తు న్నారు. ఈ వారాల్లో ఆయా కేంద్రాల్లో ఎంవీఐలు అందుబాటులో ఉంటారు. ఈ కేంద్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్ వాహన రిజిస్ట్రేషన్ ఇతరత్రా సేవలు రెండు రోజులు మాత్రమే అందుతున్నాయి. మిగతా రోజుల్లో సిద్దిపేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఇటీవల హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ బాధ్యతలు చేపట్టడంతో పూర్తిస్థాయి ఆర్టీఏ సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లావాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలలో వారానికి రెండు రోజులు మాత్రమే రవాణాశాఖ అదికారుల సేవలు అందుబాటులో ఉండడంతో మిగతా రోజుల్లో ఏ సేవను పొందాలన్నా సిద్ది.పేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఇక ట్రాన్స్పోర్టు వాహనాలకు ట్రాన్స్ఫర్, ఇతర అనుమతులు పొందాలంటే తప్పనిసరిగా సిద్దిపేటకు వెళ్లాల్సిందే. గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలలో కేవలం కొత్త లైసెన్స్ల లైసెన్స్ రెన్యువల్, వాహ నాల రిజిస్ట్రేషన్ల సేవలు మాత్రమే అందుబాటులో ఉంటు న్నాయి. డివిజన్ కేంద్రాల్లో రవాణా సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం తప్పడంత పాటు ప్రజలకు, సమయం, శ్రమ, డబ్బు ఆదా అవుతుంది. అయితే ఆయా డివిజన్లలో శాశ్వత కార్యాలయా లను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్నా ఫలితం లేకుండాపోయింది. గజ్వేల్ మినీ క్రీడా స్టేడియంలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేశారు అంతేకాకుండా ఈ తాత్కాలిక కార్యాలయాలకు శాశ్వత భవనాలు అందుబాటులో లేకపోవ డంతో అద్దె భవనాల్లో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ఎన్నికై రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాక ర్ పై జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గాల ప్రజలు ఆశలు పెంచుకున్నారు. రవాణా శాఖ మంత్రిగా, జిల్లా మంత్రిగా, జిల్లా శాసనసభ్యుడిగా ఈ ప్రాంత ప్రజలకు రవాణా శాఖ సేవలను పూర్తిస్థా యిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరుకుంటు న్నారు. ఆయన నియోజ కవర్గంతో పాటు అన్ని నియోజక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్టీఏ కార్యాలయంతో పాటుగా శాశ్వత భవనా లను మంజూరు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా గజ్వేల్ లో శాశ్వత ఆర్టీవో భవనానికి మంత్రి కృషి చేయాలని గజ్వేల్ ప్రజలు కోరుతున్నారు.

పకడ్బందీగా గ్యారెంటీల అమలు

రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్

నవతెలంగాణ- గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఏర్పడిందని ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, యువ నేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు ప్రజలు అమలవుతున్నాయని, మిగతా నాలుగు గ్యారంటీలు ఈ నెల చివరివారం లేదా జనవరి మొదటి వారంలో అమలు పరుస్తామని అన్నారు. ఉచిత ప్రయాణం మహిళలకు వరంగా మారిందన్నారు. మహిళలకు రూ.2500 వెంటనే అమలు చేస్తారని చెప్పారు. రూ.500లకే గ్యాస్ పంపిణీ త్వరలోనే అధికారికంగా ప్రారంభిస్తామన్నారు.

అభివృద్ధిపై దృష్టిపెట్టండి

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్



కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్వేతపత్రాల పేరిట ప్రజలకు అందే పథకాల అమలులో కాలయాపన చేయకూడదని, అభివృద్ధిపై దృష్టి సారించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి కోరారు. ఆదివారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు అప్పుల సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు.

విద్యతోనే జ్ఞానం

స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వేళ



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్య ద్వారానే జ్ఞానం వస్తుందని విద్యా దానం మహాదానం అని కేసీఆర్ గురువుగు మృత్యుంజయ శర్మ, సత్యనారాయణ, పృథ్వీరాజ్ రుస్తుం అన్నారు. మిరుదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 పదవ తరగతి 33 సంవత్సరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రారంభానికి ముందు సరస్వతి, సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు పూల మాల వెసి జ్యోతి ప్రజల్వన చేశారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పిల్లలుగా మారిపోయారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో 1990-91 బ్యాచ్ విద్యార్థులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ హర్షణీయం

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామ సభల్లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని సర్పంచ్ దామనపల్లి మంజుల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని సర్పంచులు పలు సమస్యలతో సతమత మవుతున్నారని సర్పంచుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ప్రభుత్వం ప్రత్యేక చోరవచూపాలని విజ్ఞప్తి చేశారు.

సిబ్బంది ముందే ఇసుక ఖాళీ చేసి ట్రాక్టర్ తరలింపు

- రెవెన్యూశాఖకు ఇసుక అక్రమ రవాణాదారుల షాక్
- చేసేదేమీ లేక వెనుదిరిగిన జూనియర్ అసిస్టెంట్
- రెవెన్యూశాఖాధికారులు వివక్ష చూపుతున్నారని పలువురి ఆరోపణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగులో రెవెన్యూశాఖ అధికారులకు ఇసుక అక్రమ రవాణాదారులు షాక్ ఇచ్చారు. ఇసుక అక్రమ రవాణాదారుల ఆగడాలకు రెవెన్యూశాఖాధికారులు అడ్డుకట్ట వేయలేక పోతున్నారనే ఆరోపణలు వెల్లవెత్తు తున్నాయి. తహసీల్దార్ హెచ్చరికలను పట్టించు కోకుడా ఇష్టారా జ్యాంగా ఇసుకను తొడేసుకుంటూ తరలించడంపై గ్రామంలో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తునా న్నరు. రెండ్రోజుల క్రితం ఆర్ఐ సుహసిని ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని జరిమా నా విధించారు. అనుమతు ల్లేకుండా వాగులోకి వాహనాలు ప్రవేశించొవద్దని తహసీల్దార్ హెచ్చరిం చారు. హెచ్చరికలను పట్టించుకోకుండా యథావిధిగా వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. ఆదివారం నవతెలంగాణ ప్రచురించిన వార్తకు స్పందించిన తహసీల్దార్ వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనా లను పట్టుకురావాలని జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌ను అదేశిచారు. అక్రమంగా ఇసుక తరలిస్తు న్న వాహనాన్ని సంతోష్ పట్టుకుని తహసీల్‌కు తరలిస్తున్న క్రమంలో డ్రైవర్ వాహనంలోని ఇసుక రోడ్డుపై ఖాళీ చేసి ట్రాక్టర్‌ను తరలించుకుపోవడం దోపిడీకి నిదర్శనంగా నిలిచింది. జూనియర్ అసిస్టెంట్ తహసీల్దారుకు ఫోన్ ద్వారా జరిగిన సంఘటనపై సమచారం అందించి చేసేదేమీలేక వెనుదిరిగారు. రెవెన్యూశాఖ అధికారులు విధుల నిర్వహణలో అలసత్వం వహించడం వల్లనే ఇసుక అక్రమ రవాణాదారులు షాక్ ఇచ్చారనే విమర్శలు గ్రామంలో వినిపించాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మండలాధ్యక్షుడిని మార్చేద్దామా?

- సామాజిక మాధ్యమంలో అసంతృప్తి వెల్లడించిన పలువురు బీఆర్ఎస్ శ్రేణులు
- పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన వారికి గుర్తింపులేదని అసహనం

నవతెలంగాణ-బెజ్జంకి

ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్ పార్టీ అవిర్భవించిన నాటి నుండి రాజకీయ పార్టీగా బీఆర్ఎస్ పార్టీగా ఉద్భవించి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల వరకు పార్టీ సిద్ధాంతం ప్రకారం నిబద్ధతతో పని చేసిన శ్రేణులకు తగిన గుర్తింపు లేదని..ఇతర పార్టీల నుండి వచ్చిన వారే కీలకంగా వ్యవహరిస్తున్నారని .. ఎనాటికైనా క్రియాశీలక శ్రేణులు పార్టీ జెండాలు మోసే స్థాయిలోనే ఉండాల్సిన దుస్థితి నెలకొందని పలువురు బీఆర్ఎస్ శ్రేణులు సామాజిక మాధ్యమం వేదికగా అసహనం వెల్లడించినట్టు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తెలిపారు. భారత రాష్ట్ర సమితి బీజేకే సామాజిక మాధ్యమం గ్రూపులో మరి మండలాధ్యక్షుడిని మార్చేద్దామా? అనే విధంగా పలువురు బీఆర్ఎస్ శ్రేణులు తమ అభిప్రాయాన్ని వెల్లడించడం మండల నాయకులపై తీవ్ర అసంతృప్తికి నిదర్శనంగా నిలుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సమయం వరకు బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత అసంతృప్తి పెరిగి ఎంపీ అభ్యర్థిపై తీవ్ర ప్రభావం చూపుతారని ఇప్పటికైనా బీఆర్ఎస్ జిల్లా బాధ్యులు మండల బీఆర్ఎస్ కార్యవర్గాన్ని చక్కదిద్దాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే ఎన్నికల పలితాలు పునారావృతమవుతాయని పలువురు బీఆర్ఎస్ శ్రేణులు సూచిస్తున్నారు.

నిర్మించారు.. వినియోగం మరిచారు

- బేగంపేటలో నిరుపయోగంగా దుకాణముల సముదాయం
- త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తుల విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో బస్టాండ్ వద్ద ఆనందయ్య మఠం అవరణంలో రూ.30 లక్షలతో ఆరు షెట్టర్లతో దుకాణముల సముదాయం నిర్మించారు. సుమారు 3 నెలల క్రితం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దుకాణముల సముదాయాల నిర్మాణం పనులను ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుండి సముదాయం నిరుపయోగంగా మారింది. లక్షలు వెచ్చించి దుకాణముల సముదాయం నిర్మించారు. వినియోగం మరిచారని సంబంధిత అధికారులపై గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుకాణాలను అద్దెకివ్వడం వల్ల వ్యాపారస్తులకు ఉపాధితో పాటు గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతోందని గ్రామస్తులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అశ్రద్ధ వహించకుండా దుకాణాల సముదాయాలను అద్దెకిచ్చి గ్రామ పంచాయతీకి కొంత మేరకు ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు.

గుత్తేదారుకు పూర్తిగా బిల్లు వస్తేనే అద్దెకు

కొందరు ఆనందయ్య మఠం ఆవరణలో నిర్మించిన దుకాణాల సముదాయాల్లో వ్యాపారస్తులు వ్యాపారం సాగించారు. వాటిని తొలగించి నూతన దుకాణాల సముదాయం నిర్మించారు. నేటి వరకు గతంలోని వ్యాపారస్తులకు దుకాణాలు కేటాయించలేదు. వారు ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా నిర్మించిన సముదాయంలో దుకాణాలను అద్దెకివ్వాలని విజ్ఞప్తి చేస్తే సముదాయాన్ని నిర్మించిన గుత్తేదారుకు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో బిల్లులు వస్తేనే కేటాయిస్తారని పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సంబ ంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి దుకా ణాల సముదా యాలను వ్యాపా స్తులకు అద్దెకిచ్చి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



- పోతిరెడ్డి మధు సూధన్ రెడ్డి, బేగంపేట

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



నవతెలంగాణ-మద్దూరు

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ గ్రామానికి చెందిన ఎర్రోజు మల్లేశం దూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి అత్తగారింటికి వస్తుండగా మార్గ మధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు.

మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-సంగునూరు

మండల ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమభావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పండుగ పురస్కరించుకుని క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని అ ఏసు ప్రభును ప్రార్థించారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

పీఏసీఎస్ అవినీతిపై అధికారుల చర్యలు శూన్యం

చైర్మన్‌ను తొలగించి సొసైటీని కాపాడాలి

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పీఏసీఎస్‌లో జరిగిన అవినీతిపై అధికారుల చర్యలు శూన్యంగా ఉన్నాయని, వెంటనే చైర్మెన్‌ను తొలగించి సొసైటీని కాపాడాలని పీఏసీఎస్ డైరెక్టర్ చెలుకల మధుసూధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ చైర్మన్ కైలాష్‌తో పాటు మరికొందరు డైరెక్టర్లు భారీగా అవినీతికి పాల్పడ్డారని, సుమారు రూ.40 లక్షల వరకు సొమ్మును కాజేశారని ఆరోపించారు. ఇదంతా జరిగి రెండేళ్లవుతున్నా స్వాహా చేసిన డబ్బును రికవరీ చేయడంలో పీఏసీఎస్ జిల్లా అధికారులు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. పీఏసీఎస్ అధికారుల తీరు అనుమానాదస్పదంగా ఉందని, అవినీతికి పాల్పడ్డ వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. అసలు దోషుల్ని పట్టుకొని స్వాహా చేసిన డబ్బులను త్వరగా రికవరీ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని కలిసి పీఏసీఎస్ జిల్లా అధికారులపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

క్రీస్తు జీవితం ప్రేమకు ప్రతిరూపం

నవతెలంగాణ - సిద్దిపేట



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఏసు క్రీస్తు చిత్రాలను అంతర్జా తీయ చిత్రకారులు రుస్తుం ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జీవితం ప్రేమకు ప్రతిరూపం అని అన్నారు. పండుగలు సమాజాలను కళావంతం చేస్తాయనీ, సంస్కృతి అస్థి త్వాన్ని ప్రతిబింబిస్తా యనీ, క్రిస్మస్ పండుగ ప్రపంచ నలుమూలల ప్రేమా నురాగా లను ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు సహీంరుస్తుం, గ్రిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, రహీం మహ్మద్ పాల్గొన్నారు.

పెండింగ్ పనుల పేరిట ఇబ్బంది పెట్టొద్దు

గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పెండింగ్ పనుల పేరిట ప్రజలకు ఇబ్బంది కలవకుండా పూర్తి చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా పెండింగ్ పనులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. పెండింగ్ పనుల మూలంగా ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. గతంలో పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. కోట మైసమ్మ రోడ్డు పేదలకు న్యాయం చేసి వెంటనే పూర్తి చేయాలని కోరారు. రింగురోడ్డు పూర్తి చేసేలా రైతుకు ఇతర చోట్ల భూమిని చూపించి రింగ్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు. రైతులకు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అభివృద్ధి పనులను పూర్తి చేయలేకపోయారని చెప్పారు. పట్టణంలో ఇతర రోడ్లలో ఉన్న వ్యాపారులకు నివాస గృహాలకు డబుల్ బెడ్ రూములు కేటాయించి లేదా ఒక్కొక్కరికి 3 గజాల స్థలాన్ని కేటాయించి రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూములు కేటాయించి వారికి నెంబర్ వేస్తే కోట మైసమ్మ రోడ్డు గాని ఇతర రోడ్లు గాని పూర్తి అయ్యేటివని ఆయన అన్నారు. పాండవుల చెరువు ఎండిపోతుందని, మాస్టర్ ప్లాన్ తీసుకొచ్చిన ఇతర ప్రాంతాలకు తరలిపోయిందని తెలిపారు.

దళిత బిడ్డపై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-తొగుట



దుబ్బాక నియోజక్రవర్గంలో ఒక దళిత బిడ్డ రాష్ట్ర స్థాయిలో ఎదుగుతుంటే ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపణలు చేస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్య క్షులు మాదాసు అరుణ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం విలేకరులతో మాట్లా డుతూ దళిత నాయకుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అయితే ఓర్వలేకనే చైర్మన్ బక్కి వెంకటయ్యపై గవర్నర్‌కు మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు. రఘున ందన్‌రావుకు దళితుల పట్ల ఎంత ప్రేమ ఉందో దీనిని బట్టే తెలుస్తుందన్నారు. వార్డు సభ్యుని నుండి మొదలు కొని సర్పంచ్,సొసైటీ చైర్మన్ గా, నేడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ గా బక్కి వెంకట య్య ఎదగడం మన నియోజకవ ర్గానికే గర్వకారణం అన్నారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన రఘునందన్ రావు తన వైఖరి మారడం లేదని, దళితుల జోలికి వొస్తే సహించేది లేదన్నారు.